News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

| సంపుటి : 05 | సంచిక :254 | ఖమ్మం | శనివారం, అక్టోబర్ 17, 2026 | CK NEWS | పేజీలు : 08 |
|---|---|---|---|---|---|

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## పిల్లల సోషల్ మీడియా భద్రత

- సోషల్ మీడియా ముప్పు నుంచి పిల్లల రక్షణపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు
- పటిష్ఠమైన నియంత్రణ, వయసు నిర్ధారణ ఉండాలని కోరిన పిటిషనర్లు
- ప్రస్తుత చట్టాలు సరిపోవని, పిల్లలపై తీవ్ర ప్రభావం పడుతోందని పిటిషన్‌లో వెల్లడి
- ఆన్‌లైన్ వేధింపులు, మానసిక ఆరోగ్యంపై పిటిషనర్ల ఆందోళన
- తదుపరి విచారణను డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం

## రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం



- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- 2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య

# అన్ని విధాలుగా సహకారం



- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం
- తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ..
- సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ
- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ వివరాలు 2లో..



## కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్షం ఏర్పాటు చేయండి

- కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్
- ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసి ఇప్పటికే 64 రోజులు గడిచినా, పార్లమెంట్ ఉభయ సభలను ఇంకా వాయిదా వేయలేదు



## ఇది ప్రభుత్వాన్ని మార్చే కుట్ర

- బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్
- అభిజీత్ దీప్కే, నేహా బోరాను కస్టడీలోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- విదేశీ శక్తులతో దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారు
- ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజా తీర్పుతో వస్తుందని వ్యాఖ్య



## బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర

- రాహుల్‌పై రాజ్‌నాథ్ సంచలన ఆరోపణలు
- భారత్‌లో బంగ్లాదేశ్ తరహా పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రాజ్‌నాథ్ ఆరోపణ
- ప్రజాస్వామ్యం పేరుతో దేశంలో అరాచకం సృష్టించాలని చూస్తోందని విమర్శ
- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలపై రక్షణ మంత్రి తీవ్ర వ్యాఖ్యలు
- అధికారం కోసమే రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపణ
- ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు

# ఎల్‌నినోతో ఆహార కొరత ముప్పు!

- ప్రతి గింజనూ కాపాడుకోవాలంటున్న నిపుణులు
- రాష్ట్రంలో వరి సాగులో అగ్రస్థానంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉంటుంది
- తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా అక్కడ ఉత్పత్తి తగ్గింది.
- ఎల్‌నినో కారణంగా తగ్గుతున్న బియ్యం ఉత్పత్తి



హైదరాబాద్

మానవ మనుగడకు గాలి, నీరు ఎంత అవసరమో, ఆహారం కూడా అంతే అవసరం. ఎల్?నినో ప్రభావంతో రాష్ట్రంలో ఈ కీలక వనరుకు కొరత ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ప్రధానంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇప్పటికే వర్షపాతం తీవ్రంగా లోపించడం వల్ల లక్షలాది ఎకరాల్లో పంట సాగు తగ్గింది. దీని ఫలితంగా రాష్ట్రంలోనే వరి సాగులో అగ్రస్థానంలో ఉండే ఈ ప్రాంతంలో ఇప్పుడు బియ్యం కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ఆహార ధాన్యాలను వృథా చేయకుండా వాటిని సురక్షితమైన పద్ధతుల్లో నిల్వ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా అక్టోబర్ 16న 'ప్రపంచ ఆహార దినోత్సవం' వివరాలు 2లో..




## అయోమయంలో భారత విదేశాంగ అధికారులు

- మోదీ కోరుకుంటే నేనే వివరిస్తా
- అమెరికా మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- రూబియో ముంబయిలో భారత అధికారులతో సమావేశం
- కానున్న నేపథ్యంలో విదేశాంగ శాఖలోనే గందరగోళం నెలకొంది

# లిక్కర్ గ్యాంగ్‌కు నిద్ర లేకుండా చేస్తున్న రజత్ భార్గవ

**హైదరాబాద్ :** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,500 కోట్ల లిక్కర్ కుంభకోణం కేసులో గ్భ్రాంతికర నిజాలు బయటపడ్డాయి. అప్పట్లో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ విజయవాడ మేజిస్ట్రేట్ కోర్టు ముందు సెక్షన్ 164 కింద న్యాయమూర్తికి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలో సమర్పించిన ఆధారాలు ఈ స్కామ్ వెనుక ఉన్న అసలు సూత్రధారుల గుట్టును రట్టు చేశాయి. లిక్కర్ దందా మొత్తం నాటి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే పకడ్బందీ కుట్ర ప్రకారం సాగిందని ఆయన వెల్లడించిన నిజాలు పాత పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. 2022 ఏప్రిల్‌లోనే మద్యం సరఫరా, బ్రాండ్ల కేటాయింపుల్లో జరుగుతున్న అక్రమాలను ఆయన గుర్తించారు. పాపులర్ బ్రాండ్లను తొక్కేసి, డిమాండ్ లేని నకిలీ, లోకల్ బ్రాండ్లకు అడ్డగోలుగా ఇండెంట్లు పెట్టడంపై నాటి బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డికి, ప్రత్యేక అధికారి సత్యప్రసాద్‌కు ఆయన మెమోలు జారీ చేశారు. అయితే, ఆ మెమోలను వెనక్కి తీసుకోవాలని, సదరు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి కోటరీలోని ముఖ్య కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిలు ఆయనపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చారు. రజత్ భార్గవ ఆధారాలతో సహా వీటిని దర్యాప్తు సంస్థలకు ఇచ్చారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నించినందుకు రజత్ భార్గవ రెక్కలు విరిచేసేలా సీఎంవో కీలక నిర్ణయాలు తీసుకుంది.



ఎక్సైజ్ స్పెషల్ సీఎస్ పరిధిలో ఉండే ఆర్డర్ ఫర్ సేల్ అధికారాలను ఆయన నుంచి రాత్రికి రాత్రే లాక్కొని, తమకు అనుకూలంగా పనిచేసే కిందిస్థాయి అధికారులకు కట్టబెట్టారు. ప్రసిద్ధ బ్రాండ్ల ఇండెంట్లను మ్యాన్యువల్ విధానంలో మార్చేసి, కమిషన్లు చెల్లించే మద్యం కంపెనీలకే ఆర్డర్లు వెళ్లేలా మాయాజాలం చేశారు. ఈ దందాను సీఎం సమీక్షల్లో రజత్ భార్గవ లేవనెత్తినా, ధనుంజయ్‌రెడ్డి ఆ అంశాలను మినిట్స్‌లో చేర్చకుండా తొక్కిపెట్టేవారని, జగన్ కోటరీ ఆదేశాల మేరకు బెంబేలెత్తించడంతో తాను ఒంటరిగా పోరాడలేక మౌనం వహించాల్సి వచ్చిందని ఆయన వాంగ్మూలంలో పేర్కొన్నారు. మరో గ్భ్రాంతికర విషయం ఏమిటంటే? వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే ముందు 2019 నుంచి 2024 వరకు జరిగిన సాఖా ఆర్డర్ల డేటాను, ప్రభుత్వ రికార్డులను మాయం చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. అప్పటి ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్‌ను పాత తేదీలతో సంతకాలు చేసి డేటాను ట్యాంపర్ చేయమని సీఎంవో నుంచి ఒత్తిడి తెచ్చారని, ఆయన అంగీకరించకపోవడంతో రజత్ భార్గవపై కూడా ఒత్తిడి పెంచారని తెలుస్తోంది. అయితే, తాము ఈ అక్రమాలకు సహకరించలేదని, దానికి సంబంధించిన రికార్డుల పరంపర ఇప్పటికీ సెక్రటేరియట్ ఫైళ్లలో భద్రంగా ఉందంటూ దానికి సంబంధించిన సాక్ష్యాలను కూడా ఆయన ఈడీ దర్యాప్తు అధికారుల ముందుంచారు. ప్రస్తుతం రజత్ భార్గవ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ఈడీ, సిట్ విచారణను మరింత వేగవంతం చేశాయి. సీఎంవో స్థాయి నుంచి సాగిన రూ. 3,500 కోట్ల కిక్‌బ్యాక్స్, మనీలాండరింగ్ నెట్‌వర్క్ గుట్టు వీడటంతో నాటి ప్రభుత్వ పెద్దలకు అరెస్టు భయం పట్టుకుంది. ప్రజాధనాన్ని దోచుకుని, జనం ప్రాణాలతో చెలగాటమాడిన లిక్కర్ ముఠా అసలు ముసుగులు త్వరలోనే పూర్తిగా తొలగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# కాంగ్రెస్ ఓటు చోరీ సభ
# సొంత ప్రభుత్వంపైనే అవిశ్వాసమా?

**హైదరాబాద్ :** తెలంగాణ వేదికగా భారీ ఎత్తున ఓటు చోరీ సభను నిర్వహించాలని, దీనికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా, దేశంలో ఈవీఎంల దుర్వినియోగం , ఓటర్ల తొలగింపుపై జాతీయ స్థాయిలో సాగిస్తున్న పోరాటంలో భాగంగా హైదరాబాద్‌లో ఈ బహిరంగ సభను ప్లాన్ చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గడ్డపై ఈ రకమైన సభను నిర్వహించడం రాజకీయంగా పెద్ద వ్యూహాత్మక తప్పిదమని, ఇది తమ సొంత ప్రభుత్వం సాధించిన ప్రజానుకూల విజయాన్ని తమకు తామే ప్రశ్నించుకోవడం లాంటిదని పొలిటికల్ సర్కిళ్లలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత శాసనసభ ఎన్నికల్లో ఇదే కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో, అవే ఈవీఎంల ద్వారా జరిగిన పోలింగ్‌లోనే కదా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 64 స్థానాలు సాధించి, పదేళ్ల బీఆర్ఎస్ రహిత పాలనకు తెరదీస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పీఠాన్ని అధిరోహించింది? తాము గెలిచిన రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా పవిత్రంగా, పారదర్శకంగా జరిగిందని.. ప్రజా తీర్పు వెల్లువెత్తిందని సంబరాలు చేసుకుని, బిజెపి, ఇతర ప్రత్యర్థి పార్టీలు గెలిచిన చోట్ల మాత్రం ఓటు చోరీ జరిగిందని ప్రచారం చేయడం పచ్చి ద్వంద్వ నీతి కాదా అన్న ప్రశ్న వినిపిస్తోంది. సోషల్ మీడియా వేదికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి, ముఖ్యంగా ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి శ్రేణుల నుంచి సెటైర్లు పేలుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ ఈవీఎంలు సరిగ్గా పనిచేసి, పక్కనే ఉన్న మహారాష్ట్ర , లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలు తేడా వస్తే ఈవీఎంలలో తప్పు ఉందనడం ఎంతవరకు సమంజసమని నెటిజన్లు నిలదీస్తున్నారు. సొంత రాష్ట్రంలో సభ పెట్టి ఓటు చోరీ అనడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన విజయంపై కాంగ్రెస్ అధిష్ఠానమే అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సంకేతాలు వెళ్తున్నాయన్న అభిప్రాయం



వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో మోదీ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేసేందుకు చేస్తున్న ఈ పోరాటం.. హైదరాబాద్‌ను వేదికగా చేసుకోవడం వల్ల స్థానిక రాజకీయాల్లో అధికార పార్టీకి తీవ్ర నష్టం చేకూర్చే ప్రమాదం ఉంది. తెలంగాణలో బిఆర్ఎస్ ఇప్పటికే కాంగ్రెస్ హామీల అమలు నిరసనలు తెలుపుతోంది. ఈ సమయంలో కాంగ్రెస్ స్వయంగా ఈవీఎంలు, ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించేలా సభలు నిర్వహిస్తే కాంగ్రెస్ తీరును బిఆర్ఎస్, బిజెపిలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా ప్లాన్ చేసుకుంటాయి. ఏదైనా రాజకీయ పోరాటం చేసేటప్పుడు ఆ వేదిక ఎక్కడ ఉందనేది అత్యంత కీలకం. బిజెపి బలంగా ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ లేదా మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ ఓటు చోరీ సభలను నిర్వహిస్తే కాంగ్రెస్‌కు రాజకీయంగా లబ్ధి చేకూరేది. కానీ తమ సొంత ప్రభుత్వం కొలువుదీరిన తెలంగాణలో ఈ తరహా సభ పెట్టడం వల్ల.. కాంగ్రెస్ గెలిస్తేనేమో ప్రజాస్వామ్యం గెలిచినట్లు.. ప్రత్యర్థులు గెలిస్తే ఓటు చోరీ జరిగినట్లా? అనే ప్రతిపక్షాల విమర్శలకు కాంగ్రెస్ నేతలు సరైన సమాధానం చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం స్థిరమైన పాలన అందిస్తున్న తరుణంలో, రాహుల్ గాంధీని ఇలాంటి వివాదాస్పద అంశంతో తెలంగాణకు తీసుకురావడం కంటే.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించే వేదికగా మార్చుకుంటే కాంగ్రెస్‌కు ఎక్కువ మేలు జరిగేదని ఆ పార్టీలోని సీనియర్ నేతలే గుసగుసలాడుతున్నారు. జాతీయ స్థాయి రాజకీయ ఎజెండాను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడంలో కాంగ్రెస్ మరోసారి తడబడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థ

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ప్రజా రవాణాను మరింత సులువుగా, వేగంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సిటీలో రవాణా రద్దీని తగ్గించేందుకు మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సర్వీసులతో పాటు 'పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్' వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల లీ అసోసియేట్స్ సంస్థ ఇచ్చిన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రతిపాదిత నాలుగు కారిడార్లలో ఐటీ కారిడార్ పరిధిలోని మూడింటికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

రాయదుర్గం – కూకట్‌పల్లి కారిడార్
హైటెక్‌సిటీ – రాయదుర్గం నాలెడ్జి సిటీ కారిడార్
కొండాపూర్ – ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కారిడార్

ఈ మూడు మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయోజనం చేకూరేలా, ప్రతి కారిడార్‌కు మూడు వేర్వేరు ప్రత్యామ్నాయాలను సూచించాలని ఏజెన్సీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాల్గో కారిడార్‌ను అసెంబ్లీ, లక్డీకాపూల్, సచివాలయం, ట్యాంక్‌బండ్ ప్రాంతాలను కలుపుతూ రూపొందించారు. అయితే, ఈ మార్గంలో కొన్ని సాంకేతిక సవాళ్లు ఉన్నందున, దీనిని రాణిగంజ్ వరకు పొడిగించే సాధ్యాసాధ్యాలపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. పీఆర్‌టీఎస్ (పాడ్ ట్యాక్సీ) నిర్మాణానికి కిలోమీటరుకు సుమారు రూ. 120 కోట్ల నుంచి రూ. 180 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టులో రెవెన్యూ కంటే ప్రయాణికుల భద్రత, సేఫ్టీకి




ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. పాతబస్తీతో సహా నగరంలోని నాలుగు మెట్రోరైలు కారిడార్ల కోసం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైలు అధికారులు జనరల్ కన్సల్టెన్సీ టెండరు గడువు మరోసారి పొడిగించారు. ముందు అక్టోబరు 8 వరకు ఉన్న గడువు ముగిసేనాటికి తగిన స్పందన రాకపోవడంతో, ఈ గడువును ఈ నెల 22వ తేదీకి పొడిగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ పీఆర్‌టీ వ్యవస్థ, మెట్రో విస్తరణ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఎల్‌నినోతో ఆహార కొరత ముప్పు!

-మొదటిపేజీ తరువాయి

జరుపుకుంటారు.

### ఆహార వృథాను అరికట్టాలి

రైతుల కఠోర శ్రమతో పండించిన ఆహార ధాన్యాలు రకరకాలుగా వృథా అవుతున్నాయి. ఒకవైపు టన్నుల కొద్దీ ఆహారం వృథా అవుతుంటే నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, భువనగిరి వంటి ప్రధాన పట్టణాల్లో ఎంతో మంది పేదలు, అవసరంలో ఉన్న వారు కనీస భోజనం దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో ప్రతి వ్యక్తి సగటున ఏడాదికి 55 కిలోల ఆహారాన్ని వృథా చేస్తున్నారు. సామాజిక కార్యక్రమాలు, వేడుకలు, హోటళ్లలో జరిగే ఆహార వృథాను అరికట్టగలిగితే, ఆకలి చావులను సగానికి పైగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఆహార వృథా చాలా ఎక్కువగా ఉంది. ఐదు ఏళ్లలోపు పిల్లల మరణాలకు పోషకాహార లోపమే కారణమని ఐసీఎంఆర్ హెచ్చరించింది.

### అప్రమత్తంగా ఉండండి

ఎల్‌నినో ప్రభావం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని పెద్దవూర రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్? సోమ పవన్ కుమార్ పేర్కొన్నారు. 'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఆహార ధాన్యాలు, ఇతర ఆహార పదార్థాల వృథాను పూర్తిగా అరికట్టాలి. అందుబాటులో ఉన్న ఆహార ధాన్యాలను సురక్షితమైన పద్ధతుల్లో నిల్వ చేసుకోవడం మంచిది. ముఖ్యంగా ప్రస్తుతం వరి సాగు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో బియ్యాన్ని భద్రపరుచుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే ఆహార కొరతను అధిగమించవచ్చు' అని సూచించారు.

### వర్షపాత వివరాలు

రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే వర్షపాతం తక్కువగా ఉంది. ఈ గురువారం వరకు చూసుకుంటే నల్గొండలో 326.6 మిల్లీ మీటర్లు కురిసింది. ఇంకా కురవాల్సింది 553.3 మిల్లీమీటర్లు. మొత్తం వర్షపాత లోటు 41 శాతం ఉంది. సూర్యాపేటలో 439.1 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఇంకా 627.4 మిల్లీమీటర్లు కురవాల్సి ఉంది. ఇక్కడ లోటు వర్షపాతం 30 శాతం ఉంది. ఇక యాదాద్రి భువనగిరి జిల్లాలో చూసుకుంటే కురవాల్సిన వర్షం 591.0 మిల్లీమీటర్లు. ప్రస్తుతం కురిసింది 414.5 మిల్లీమీటర్లు. ఇక్కడ 30 శాతం లోటు వర్షపాతం ఉంది.

## అన్ని విధాలుగా సహకారం

-మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

### అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం

రాష్ట్రంలో కార్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరిన సీఎం ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు దేశంలో మిగతా ప్రాంతాలతో పోలిస్తే అన్నివిధాలుగా అనుకూలమైన ప్రాంతమని హ్యుందాయ్ బృందానికి రేవంత్‌రెడ్డి వివరించారు. ఫ్యూర్ ప్రాంతంలో మ్యానుఫ్యాక్చర్ రంగం అభివృద్ధిని సర్కార్ ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని చెప్పారు.

### తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం

డిసెంబరులో ఫ్యూచర్ సిటీలో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని హ్యుందాయ్ బృందాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నిలిపేందుకు, గ్లోబల్ సిటీగా హైదరాబాద్?ను తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న పలు రకాల చర్యలను ముఖ్యమంత్రి హ్యుందాయ్ ఇండియా ఎండీ చాంగ్యో చోకు వివరించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ అడ్వాన్స్‌డ్ ఇంజినీరింగ్ కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ విజన్‌లో భాగస్వామ్యం అవుతామని హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఎండీ సీఎం రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు.

## రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు. "ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఎన్‌హెచ్-65 ఆరు లైన్ల విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్.

**హైదరాబాద్ :** హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్?65) విస్తరణకు రంగం సిద్ధమైంది. ఏపీ, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, సరుకు రవాణా వాహనాలకు ఈ జాతీయ రహదారి అత్యంత కీలకం. అయితే, ఈ రహదారిపై రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ల కారణంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పండుగుల సమయాల్లో హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి చౌటుప్పల్, నల్గొండ, సూర్యాపేట మీదుగా ఆంధ్రప్రదేశ్ వెళ్లే మార్గంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అంతేకాక ఈ రహదారిపై వాహనాల రాకపోకల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రమాదాలుసైతం చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించేందుకు అనుమతి లభించింది. అయితే, రహదారి విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్ అయింది. హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉంది. దీనిని ఆరు లైన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. అయితే, ఈ విస్తరణ పనులు 2027 జనవరి నుంచి ప్రారంభించనున్నట్లు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో సోమవారం ఎన్‌హెచ్ఏఐ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమై విస్తరణ పనులు, రహదారి భద్రతపై చర్చించారు. రహదారి విస్తరణలో ఆరు ప్రధాన వరుసలతో పాటు సర్వీసు రోడ్లు, జంక్షన్ల మెరుగుదల, సురక్షితంగా రోడ్డు దాటేందుకు అండర్‌పాస్‌లు, అవసరమైన చోట నియంత్రిత ప్రవేశ సదుపాయాలు కీలకంగా మారనున్నాయి. ఇవి పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే ప్రయాణికులతోపాటు సరకు రవాణా రంగానికి కూడా ప్రయోజనం కలగనుంది.

# రైతులు పండించిన ప్రతీ గింజ ప్రభుత్వమే కొనేలా కృషి -- ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**సికె.న్యూస్. నేరడిగొండ:** నేరడిగొండ మండల కేంద్రంలో నాబార్డ్ వారి తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాలు దోహదపడతాయని పేర్కొన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా, తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి తగిన మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనేలా కృషి చేస్తానన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు అవసరమైన సహకారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా, వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సాబ్లే కిషోర్, స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రాథోడ్ సురేందర్, సర్పంచులు మహేందర్ రెడ్డి, నవీన్, గంగాధర్, స్వామి, సుజీల్, ప్రతాప్, శోభన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా దండియా ఉత్సవం

**శుభారంభ్ పేరిట గర్బా, దండియా నృత్యాలు, సంగీతం, సాంస్కృతిక సందడి**



**పటాన్చెరు,అక్టోబర్ 16(సీ కే న్యూస్):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, నవరాత్రి స్ఫూర్తిని పురస్కరించుకుని, 'శుభారంభ్ 2026' పేరిట ఉత్సాహభరితమైన దండియా ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయ వస్త్రధారణలో హాజరయ్యారు.
కళాకృతి విద్యార్థి క్లబ్ ఆధ్వర్యంలో, స్త్రీ శక్తి పర్యావరణ సామరస్యం, ప్రాంతీయ గుర్తింపునకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సంగీతం, నృత్యం, సాంస్కృతిక ఉత్సాహంతో నిండిన గర్బా, దండియా నృత్యాలతో ఈ వేడుకలు ఉత్సాహభరితమైన సాయంత్రంగా కొనసాగాయి. ఈ కార్యక్రమం, గీతం ప్రాంగణ సంస్కృతిని, గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, విభిన్న విద్యా విభాగాలకు చెందిన విద్యార్థుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందించింది.
శుభారంభ్, విద్యార్థులకు ఉమ్మడి సాంస్కృతిక అనుభవాల ద్వారా ఒకరితో మరొకరు మమేకమవడానికి, మధురమైన జ్ఞాపకాలను సృష్టించుకోవడానికి, కలిసికట్టుగా ఉండే ఆనందాన్ని పంచుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది.

# ఆధ్యాత్మిక సేవతో పాటు ప్రజా సేవలో ముందుండాలి: బొడిగె వెంకటేశం



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు:** శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్త బొడిగె వెంకటేశం మండల ప్రజలకు, గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తున్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు సామాజిక సేవలోనూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని కోరుకున్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ మరోసారి అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మసాగర్ మండల సమన్వయ సమీక్ష సమావేశం ఎంపీడీవో అనిల్ కుమార్

**సి కె న్యూస్ అక్టోబర్ 16 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ మండలం ప్రజా పరిషత్ ఎంపీడీవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల సమన్వయ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా జడ్పిసిఓ బి శేషాద్రి అడిషనల్ కలెక్టర్, హనుమకొండ డిఆర్డిఓ మేను శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్ హాజరైనారు. ధర్మసాగర్ మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావం వలన దేశంలో, రాష్ట్రంలో ఎండ తీవ్రత ఉన్నందున, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ప్రజలు, రైతులందరూ సన్నద్ధం కావాలని, ప్రతి ప్రాంతంలో నీటి కొరత ఏర్పడడం ముఖ్యంగా వ్యవసాయం చేసే రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి. కొన్ని రిజర్వాయర్లో నాలుగు నెలలకు సరిపడా నీరు నిల్వ ఉన్నందున, సాగునీరు వదలడానికి ఎక్కువ అవకాశాలు లేనందున ప్రజలందరూ నీటిని వృధా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి, యాసంగి పంట వరి వేయకూడదని పలు సూచనలు సమావేశంలో గ్రామ సర్పంచులకిదరికీ తెలియపరిచినారు. తదనంతరం బతుకమ్మ పండుగ పర్వదినాన్ని ప్రారంభించి ఆటపాటలతో ఆనందమును



వ్యక్తపరిచినారు .
ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల ప్రభుత్వ అధికారి తాసిల్దార్, వివిధ కార్యాలయాలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# లలిత దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



పూజలో పాల్గొన్న ఉప సర్పంచ్ దంపతులు



ఆశీర్వచనాలు అందించినలిఫణిహారం శ్రీనివాసాచార్యులు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామ రామాలయం సెంటర్ దగ్గరలో ఉన్న కనకదుర్గమ్మ లలితా దేవి అవతారంలో దర్శనమిచ్చారు. పీటలపై ఉప సర్పంచ్ దంపతులు కోలా ఉమారాణి నాగేశ్వరావు కూర్చుని పూజలో పాల్గొన్నారు. విగ్రహం వద్ద అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గ గుర్తుచేస్తూ ఉత్సహంగా పాల్గొన్న మహిళలు. బతుకమ్మ సంబరాల అనంతరం మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించి కమిటీ వారు బహుమతులు అందజేసినారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిలారు మనోహర్ బాబు,విగ్రహ దాత బండి రమణ,స్థల దాత వెన్నెబోయిన రాజు వార్డు మెంబెర్స్ కిలారు బాబురావు, షేక్ రహీమ్ తుల్లా, పొనుగోటి బాబు, గంధసిరి లలిత, నాయకులు, బండి ప్రసాద్,మల్లెల సత్యనారాయణ,షేక్ జానీమియా, మేకనబోయిన రాంబాబు, ఉమారాజు, కోడవకంటి మోహన్ రావు, చింతల సైదులు, పోతురాజు గోపాల్ రావు, కూచిపూడి సతీష్ , బండి వెంకటేశ్వర్లు, కోలుకుల వెంకటేశ్వర్లు, గంధసిరి శ్రీను,గద్దం వెంకటేశ్వర్లు, బచ్చు బాబు, జిక్కి వీరబాబు, కనగాని బుచ్చయ్య,పొనుగోటి ప్రసాద్,పొనుగోటి చిన్న రత్నాకర్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కొత్తగూడను కరువు మండలంగా ప్రకటించాలి

**విద్యుత్ కోతలను నివారించాలి: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ**

**సికె న్యూస్ అక్టోబర్ 16 మహబూబాబాద్ జిల్లా (పతినిధి:మురళి** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, విద్యుత్ కోతలను నివారించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్,విద్యుత్ శాఖ ల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బుర్కా బుచ్చిరాములు మాట్లాడుతూ.. వర్షాభావంతో పంటలు నష్టపోయిన రైతులకు సాగు చేసిన భూమికి ఎకరాకు రూ.25 వేలు, సాగు చేయని రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడంతో పాటు ఎల్ఆర్ లోడ్ రిలీఫ్ విధానాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు






శ్రీశైలం, పుల్లన్న, రామచంద్రు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన కార్యవర్గంకి ఎమ్మెల్యే అభినందనలు



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ సభ్యులు

**సీకే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) అక్టోబర్ 16:** చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన కార్యవర్గం శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నూతన మున్సిపాలిటీ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, జనరల్ సెక్రెటరీలు, ఇప్ప వెంకటేష్, ఎర్రగుని లింగస్వామి,ఉపాధ్యక్షులు అంతటి విజయలక్ష్మి బాలరాజు, బండమీది మల్లేష్,సయ్యద్ వాయుద్దీన్, వర్కాల వెంకట్ కుమార్, సెక్రెటరీలు గుండెబోయిన మనిత ఐలయ్య యాదవ్, ఓసు శ్రీజా రాజు, మమ్మద్ ఫిరోజ్, మట్టుపల్లి యాదగిరి, మాదాని గోపాల్, బత్తుల రాజు, జక్కర్తి సుధా, పేరుపల్లి సుమతి,
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం, మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.



**సి.కె. న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 16.** యాదాద్రి భువనగిరి జిల్లా నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ జక్కా రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్ జక్కా రాఘవేందర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# రూ. 4.50 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను

- పర్యవేక్షించిన మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ,
- చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నబోయిన గోపి .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జగన్నాధపురం ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి మత్కేపల్లి--పందిళ్లపల్లి వీఆర్ రోడ్డు వరకు, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ మీదుగా రూ. 4.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లిశ్రీ అంబటి వెంకటేశ్వరరావు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి గారులి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.
రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ సూపర్వైజర్ కు సూచించారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు, వాహనదారులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రాంత అభివృద్ధికి మరింత దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ , పార్టీ జిల్లా నాయకులు కొప్పుల గోవిందరావు గారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగర్జున , కాసిం గారు మరియు నర్సింశెట్టి చలమయ్య పాల్గొన్నారు.ం

# ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు భీమిడి మహేందర్ రెడ్డి

**సి.కె. న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు**



యాదాద్రి భువనగిరి జిల్లా, అక్టోబర్:
యాదాద్రి భువనగిరి జిల్లా వర్కుట్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు భీమిడి మహేందర్ రెడ్డి జిల్లా, మండల, గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలందరూ పండుగను సుఖసంతోషాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత పెరగాలని కోరుకున్నారు. గ్రామంలో ఆలయ నిర్మాణం, పాఠశాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు ఆర్థిక సహకారం అందిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్న భీమిడి మహేందర్ రెడ్డి సేవలను ఈ సందర్భంగా గ్రామస్తులు గుర్తు చేసుకుంటున్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, విజయాలు, అభివృద్ధి కలగాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ మరోసారి ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# ముదిరాజ్ కుల దైవం పాండవుల జీవితం నేటి తరానికి ఆదర్శం

- గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ డాక్టర్ చంద్రయ్య గౌడ్

**గరిడేపల్లి, సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** పాండవుల జీవితం, వారు ఎదుర్కొన్న కష్టాలు, వాటిని అధిగమించిన తీరు నేటి తరానికి ఆదర్శప్రాయమని గరిడేపల్లి గ్రామసర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో ముదిరాజుల కులదైవమైన పాండవుల ఆలయాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటమ్మ మాట్లాడుతూ.. మహాభారతంలో పాండవులు అనుసరించిన జీవన విధానం, ధర్మం పట్ల వారు చూపిన నిబద్ధత, జీవితంలో ఎదురైన కష్టసుఖాలను అధిగమించిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాండవుల ఆదర్శాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపుర అంజన్ రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, బండ నర్సిరెడ్డి, కర్నే అరుణలక్ష్మీనారాయణ, ముదిరాజ్ కులస్తులు చామకూరి నాగేశ్వరరావు, చామకూరి దశరథ, ప్రధాని సైదులు, జిట్టబోయిన పకీరయ్య, మత్స్యకార్మిక సహకార సంఘం డైరెక్టర్లు, పలువురు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



## నాగులవంచలో ఆధ్యాత్మిక శోభ.. అంగరంగ వైభవంగా హోమగుండం పడిపూజ!

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భవానీ స్వాముల సందడితో శోభాయమానంగా దొరవారి గడి సెంటర్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : నాగులవంచ గ్రామంలోని దొరవారి గడి సెంటర్‌లో హోమగుండం పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడి సెంటర్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలు, భవానీ స్వాముల సందడితో ఆ ప్రాంతమంతా భక్తిమయంగా మారింది.

ఈ కార్యక్రమంలో భవానీ స్వాములు సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై భక్తిప్రపత్తులను చాటుకున్నారు. విద్యుత్ దీపాల కాంతులు, పూజా కార్యక్రమాలతో దొరవారి గడి సెంటర్ శోభాయమానంగా కనిపించింది. భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## రేపల్లెవాడలో భూముల రీ సర్వే కార్యక్రమం ప్రారంభం

- భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే కీలకం..... పారదర్శకంగా భూముల వివరాల నమోదు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** రేపల్లెవాడ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని రేపల్లెవాడ గ్రామంలో కంట మహేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూ రికార్డుల నమోదు ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ సర్పంచ్ మడుపల్లి అంబికా రాంప్రసాద్, తహసీల్దార్ కరుణశ్రీ, సర్వేయర్ నవీన్, జీపీఓ కిరణ్, గ్రామ కార్యదర్శి రామారావు పాల్గొన్నారు. అలాగే జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, బంధం కృష్ణ, మడుపల్లి కిరణ్ బాబు, బండి శ్రీనివాసరావు, మడుపల్లి వెంకటేశ్వర్లు, నాగబండి వెంకటనారాయణ, ఎటుకూరి మోహన్ రావు, సామినేని శ్రీనివాసరావు, కట్టా తుత్తురు, మడుపల్లి రమేష్, లక్ష్మీపతి, రాంబాబు, కొమ్మనే ప్రసాద, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నార్లాపూర్‌లో వైభవంగా దేవీ శరణ నవరాత్రులు

- లక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు
- భక్తిపారవశ్యంలో నార్లాపూర్
- అమ్మవారి దివ్యదర్శనంతో పులకించిన భక్తజనం..

**సి కే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక శోభతో గ్రామమంతా పండుగ వాతావరణం నార్లాపూర్ గ్రామంలో నెలకొంది. ఆధ్యాత్మికతకు అద్దం పట్టేలా, భక్తిభావానికి ప్రతీకగా నార్లాపూర్ గ్రామంలో దేవీ శరణ నవరాత్రుల వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతు ఊన్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వడంతో గ్రామంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. సిరి సంపదలకు, సౌభాగ్యానికి, ఐశ్వర్యానికి ప్రతీక అయిన మహాలక్ష్మి అమ్మవారి రూపాన్ని దర్శించుకున్న భక్తులు పులకించి పోయారు. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని కనులారా వీక్షిస్తూ, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారి దివ్యదర్శనం

దేవీ శరణ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని లక్ష్మీదేవి రూపంలో అందంగా అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూల అలంకరణలు, దీప కాంతులు, పూజా కార్యక్రమాలతో అమ్మవారి సన్నిధి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సాక్షాత్తు మహాలక్ష్మి దేవి కొలువుదీరినట్లుగా అలంకరణ భక్తులకు కనువిందు చేసింది. అమ్మ వారి సన్నిధిలో భక్తులు భక్తిపూర్వకంగా పూజలు నిర్వహిస్తూ, కుంకుమ అర్చనలు సమర్పిస్తూ తమ మొక్కులు చెల్లించు కున్నారు. భక్తి.. శక్తి.. ఆధ్యాత్మికతకు ప్రతీక నవరాత్రులుదుర్గాదేవి ఆరాధనకు అత్యంత విశిష్టమైన దేవీ శరణ నవరాత్రులు భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందిస్తున్నాయి. జగన్మాత తొమ్మిది రూపాల్లో పూజలందుకుంటూ భక్తులకు అభయాన్ని ప్రసాదిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ నవరాత్రులు ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నాయి. అమ్మ వారిని ఆరాధించడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని విశ్వసించే భక్తులు నిష్ఠతో పూజలు నిర్వహిస్తున్నారు. నార్లాపూర్ లో ఆధ్యాత్మిక సందడి అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివస్తుండటంతో నార్లాపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి నామస్మరణలు, పూజా కార్యక్రమాలతో పరిసరాలు భక్తిమయంగా మారాయి. భక్తుల పాలిట కొంగు బంగారమై, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కొలువుదీరిన జగన్మాతను దర్శించుకుని భక్తులు తన్మయత్వం చెందుతున్నారు. జగజ్జనని కరుణాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని, సుఖశాంతులు నిండాలని భక్తులు మనసారా ప్రార్థిస్తున్నారు. లక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారి దివ్యరూపం నార్లాపూర్ గ్రామంలో నవరాత్రుల వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో పబ్బా రామన్ గౌడ్ భవాని, శివరామ చారి భవాని, అంజి భవాని, మహేష్ భవాని, దుర్గా భవాని, రాఘవేంద్ర భవాని, కార్తీక్ భవాని, ధనుష్ భవాని, రాజు భవాని, మెగా రెడ్డి భవాని, అరికా మాత, శిరీష మాత, పురందేశ్వరి మాత, వినోద్ మతా, తదితరులు పాల్గొన్నారు.

## సోమల తండాలో గుగులోతు లాలి మృతికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ నాయకుడు పిల్లుట్ల రఘు



**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలం పరిధిలో ఉన్న సోమల తండాకు చెందిన గుగులోతు లాలి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు అన్న సోమల తండాకు చేరుకుని, లాలి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గ్రామం లోని అనారోగ్యంతో ఉన్నటువంటి కుటుంబాలను పరామర్శించారుఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, రమణారెడ్డి అన్న, బచ్చలకూరి శీనన్న (సర్పంచ్), కుకునూరి అంజయ్య, జమ్ము మక్త నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు, షేక్ దస్తగిరి, చంద్రయ్య, బండ్ల వెంకటరెడ్డి, గుగులోతు రవీందర్ నాయక్, బిచ్చం నాయక్, శంకర్ నాయక్, నాగేశ్వరరావు నాయక్, కమల నాయక్, చను నాయక్, సామ్యా నాయక్, భూక్య హేత, బాలు, రాముడు, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బెక్కెం గ్రామం లో బిపిఎల్ సీజన్--8 క్రికెట్ టోర్నమెంట్

- బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ధారసింగ్
- జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి
- మండల అధ్యక్షుడు బొగ్గు కుర్మయ్య

**సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** క్రీడల అభివృద్ధికి చేయూత.. యువతకు ప్రోత్సాహం.. క్రీడాకారుల విజయానికి సహకారం బెక్కెం బిపిఎల్ సీజన్--8 క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్న బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర నాయకులు ధారాసింగ్, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాయకులు గోపి నాయుడు, మేకల చెన్నయ్య, గణేష్ రెడ్డి క్రీడా కారులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో అందించిన సహకారం జట్టు సభ్యుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. యువ క్రీడాకారులకు ప్రోత్సాహం.. క్రీడా రంగానికి చేయూత! నేటి యువత క్రీడల్లో రాణిస్తూ తమ ప్రతిభను చాటుకోవాలని, క్రీడల ద్వారా ఐకమత్యం, క్రమశిక్షణ, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. క్రీడా కారులకు ప్రోత్సాహాన్ని అందించి యువత లో నూతన ఉత్తేజ నింపాలని. క్రీడాకారులు తమ ప్రతిభను వెలికితీసేందుకు అవసరమైన సహకారం అందించడం అభినందనీయమని, ఇలాంటి ప్రోత్సాహం యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని క్రీడాభిమానులు పేర్కొంటున్నారు. క్రీడా కారుల్లో నూతనోత్సాహం బిపిఎల్ సీజన్--8 క్రికెట్ టోర్నమెంట్‌లో బెక్కెం గ్రామంలోని వాడే ఏడు టీములు మెరుగైన ప్రదర్శన కనబరిచి విజయాలు సాధించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ది క్రీడలకు ప్రోత్సహిస్తున్న బిజెపి నాయకులను రాష్ట్ర నాయకులు ధారాసింగ్ ను క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. క్రీడల అభివృద్ధికి, యువత ప్రోత్సాహానికి ఇలాంటి సహకారాలు ఎంతో దోహదపడతాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ధారాసింగ్, జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, మేకల చెన్నయ్య, గోపి నాయుడు, గణేష్ రెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకుడు మంద నరసింహ ముదిరాజ్



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు:** యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహ ముదిరాజ్ జిల్లా ప్రజలకు, మండల ప్రజలకు, గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం కోసం, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కులమత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ విజయదశమి ప్రజలందరికీ విజయాలు, అభివృద్ధి, శుభాలు తీసుకురావాలని మంద నరసింహ ముదిరాజ్ ఆకాంక్షిస్తూ మరోసారి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్





**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు:** యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి, వలిగొండ మండలం సంఘం గ్రామానికి చెందిన కందుల తానేష్ గౌడ్ మండల ప్రజలకు, జిల్లా ప్రజలకు, గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ద్వారా మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ పండుగను ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. రైతులు పాడిపంటలతో తులతూగాలని, వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ ఐకమత్యంతో ఉంటూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, వాటిని భావితరాలకు అందించాలని సూచించారు. సమాజంలో శాంతి, సోదరభావం, సామరస్యం పెంపొందించుకోవాలని అన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికీ విజయాలు, అభివృద్ధి, సంతోషాన్ని అందించాలని కందుల తానేష్ గౌడ్ కోరుకుంటూ మరోసారి ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు:** యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి, వర్కుట్‌పల్లి గ్రామానికి చెందిన కొప్పుల యాదిరెడ్డి జిల్లా ప్రజలకు, గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ద్వారా మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలందరూ దసరా పండుగను సుఖసంతోషాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవం మరింత పెరగాలని అన్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ప్రజలందరూ కులమత భేదాలు లేకుండా ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొనేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, విజయాలు, అభివృద్ధిని తీసుకురావాలని కొప్పుల యాదిరెడ్డి ఆకాంక్షించారు.

## ఘనాపూర్‌లో నూతన ప్రయాణ ప్రాంగణం ప్రారంభం..
## ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

- ఘనాపూర్‌లో నూతన ప్రయాణ ప్రాంగణం ప్రారంభం
- నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం




**సికె న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం, అక్టోబర్ 16:** మెదక్ జిల్లా కొల్చారం మండలం ఘనాపూర్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నూతన ప్రయాణ ప్రాంగణాన్ని ఘనంగా ప్రారంభించారు. చిన్న ఘనాపూర్ గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన ప్రయాణ ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రయాణ సౌకర్యాల మెరుగుదల ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా నూతన ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఘనాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులవారి మల్లేశం గౌడ్, గోవర్ధన్ అప్పాజీపల్లి సర్పంచ్ గజినీ వెంకట గౌడ్, హంసన్‌పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రాంపూర్ సర్పంచ్ మొగిలి రాజు ఘనపూర్ వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం గ్రామస్థుల సమక్షంలో సందడిగా సాగింది.

## విద్యుత్ సరఫరాపై క్షేత్రస్థాయిలో సీఎండీ పర్యవేక్షణ



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**ఖమ్మం సర్కిల్ పరిధిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం 220/132/33 కేవీ పెద్దగోపతి సబ్‌స్టేషన్‌ను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సబ్‌స్టేషన్ పనితీరు, విద్యుత్ సరఫరా స్థితిగతులను పరిశీలించి, ప్రస్తుత డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సాంకేతిక సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఖమ్మం ఎస్ ఈ శ్రీనివాస చారి, డీఈ ఆపరేషన్స్ వైరా, ఏఈ/ఆపరేషన్స్/పెద్దగోపతి, టీజీ ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న ఘనాపూర్‌లో రెండు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం..
## ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**సికె న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి** చిన్న ఘనాపూర్‌లో రెండు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం లబ్ధిదారుల నూతన గృహాలను ప్రారంభించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి కొల్చారం, అక్టోబర్ 16: మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుల నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసుకునే అవకాశం లభిస్తోంది. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకం అమలు చేస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం నెలకొంది.

గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాలకు భద్రతతో కూడిన నివాసం లభించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చిన్న ఘనాపూర్ గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, కొల్చారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులవారి మల్లేశం గౌడ్, అప్పాజీపల్లి సర్పంచ్ గజినీ వెంకట గౌడ్, హంసన్‌పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రాంపూర్ గ్రామ సర్పంచ్ మొగలి రాజు ఘనపూర్

# రైతుల సమస్యలపై బీజేపీ కిసాన్ మోర్చా ఆందోళన

**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్**

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి -- పతంగే బ్రహ్మానంద్

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం ఆదిలాబాద్‌లోని ఎస్సీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయాలని, తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలను అరికట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో విద్యుత్ కోతలు ఎదురవడం వల్ల సాగుకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించడం ప్రభుత్వ బాధ్యత అని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలి. తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలకు అడ్డుకట్ట వేయాలి. విద్యుత్ సమస్యల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలి. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించి, రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

రైతుల సంక్షేమమే వ్యవసాయ రంగ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని పతంగే బ్రహ్మానంద్ సూచించారు.

**రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం -- రైతుల**



**హక్కుల కోసం బీజేపీ నిరంతర పోరాటం**

ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా అధ్యక్షులు కటకం రాందాస్ గారు ఎస్సీ మోర్చా అధ్యక్షులు దేవన్న గారు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కాళ్ళ సాయి గారు ఎస్టీ మోర్చా అధ్యక్షులు ఆత్రం సాయి గారు ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడమ్ శివ గారు జిల్లా ఉపాధ్యక్షులు దినేష్ మాటోలియా గారు రాకేష్ గారు వెంకటస్వామి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు అమెటే గారు మండల అధ్యక్షులు వివిధ మోర్చాల మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు శ్యామల హనుమంతు నాయుడు**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి పరశు రాముడు దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాసు శ్యామల హనుమంతు నాయుడు శ్రీ సరస్వతి దేవి అలంకారం రూపంలో జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మ వారి ఆశీస్సులు పొందారు.....

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఆరవ రోజు అమ్మవారికి బాసు హనుమంతు నాయుడు గారు దంపతులు కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ జమ్ములమ్మ ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు...

అమ్మవారి ఆశీస్సులు తో గద్వాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని



అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు....

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంటెన్న, మోహన్ యాదవ్,శేఖర్ నాయుడు, శ్రీరాములు,రాముడు,తిమ్మప్ప, రాము, వీరేష్, రాజు, నరసింహులు, గోవిందు,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## గట్టు మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల నియోజకవర్గం

గట్టు మండలం గ్రామంలో బలిగేరా కు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి గారు హాజరయ్యారు.

గట్టు మండలంలోని బలిగేర గ్రామానికి చెందిన విజయ్ కుమార్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది . నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే తనయుడు కానుకను అందజేశారు . ఎమ్మెల్యే తనయుడు కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరపున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి గారికి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, నాయకులు రామకృష్ణ నాయడు, జంబు వెంకటేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలికట్ట శ్రీ అమ్మ భవానీ మాత ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు!

- భవానీ మాత దర్శనానికి తరలివస్తున్న భక్తులు.. అమ్మవారి సేవలో తరించిపోతున్న భక్తజనం



**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 16:**ఎలికట్ట: రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అమ్మ భవానీ మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజించడం విశేషంగా నిలుస్తోంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. భవానీ మాత ఆశీస్సులు తమ కుటుంబాలపై ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలతో ఆలయ పరిసరాలు భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంటున్నాయి. అమ్మవారి నామస్మరణ, పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంటోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

శక్తి స్వరూపిణి అయిన శ్రీ అమ్మ భవానీ మాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తూ, గ్రామంలో ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి.

## చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ నూతన కార్యవర్గంకి ఎమ్మెల్యే అభినందనలు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మండల నూతన కమిటీ సభ్యులు



**సీకే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) అక్టోబర్ 16:**చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ నూతన కార్యవర్గం శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నూతన మండల కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, చౌటుప్పల్ మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనలు చేశారు. మండల ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆనంద్ గౌడ్, రిక్కల మహేందర్ రెడ్డి, వలకాటి అనిల్ నేత, ప్రధాన కార్యదర్శులు మాధగోని శేఖర్ గౌడ్, జాల మల్లేష్ యాదవ్, పకిరు వంశీధర్ రెడ్డి, కోశాధికారి గూడూరు నవీన్ రెడ్డి, స్పోక్ పర్సన్ బకన్నగారి శ్రవణ్ కుమార్, కార్యదర్శులు తగరం నాగరాజు, భావండ్లపల్లి రాజు, ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈ రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ నందు బతుకమ్మ సంబరాల్లో భాగంగా నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు. ప్రిన్సిపల్స్, ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కి, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు . మెడికల్ కాలేజీ లెక్చరర్స్ తో కలిసి ఎమ్మెల్యే సతీమణి బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు.

ఎమ్మెల్యే సతీమణి గారు మాట్లాడుతూ....

ముందుగా అందరికీ బతుకమ్మ, దేవి శరన్నవరాత్రుల , దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర లో బతుకమ్మ పండగ ఆడపడుచులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే పండగని తెలిపారు.

రంగు రంగుల పూలతో బతుకమ్మ ను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు బతుకమ్మ పండగ ప్రాముఖ్యతను ఆడపడుచులతో పంచుకుంటూ, బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో కోలాటాలు బొడ్డెమ్మలు వేసి ఆడి పాడి బతుకమ్మ సంబరాలను సంతోషంగా జరుపుకున్నారు బతుకమ్మ పండగ ముఖ్యం గ్ద దసరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా గౌరమ్మ ఆశీస్సులతో ప్రజలను చల్లగా చూడమని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ , ప్రిన్సిపల్, లెక్చరర్స్, తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి.యస్. కేశవ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని కుమ్మర శాలివాహన సంఘం అధర్వంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, ఆరవరోజు మూలా నక్షత్రం సరస్వతి దేవి రూపంలో ఉన్న అమ్మవారికి బి.యస్. కేశవ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్ష

- పెండింగ్ పనులను వేగవంతం చేయాలి -- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 16:నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని,వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల అవసరాలను గుర్తించి వాటికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. షాద్నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, రమేష్, రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, జాకారం శేఖర్, శ్రీధర్, ఆర్డీఓ సరిత, నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు.. క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్
- అకాడమీ విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ల ప్రదానం.. ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రాండ్ మాస్టర్ బాలరాజ్

సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 16:నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అన్నారు. యువత విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులకు వారి ప్రతిభ, నైపుణ్యాల ఆధారంగా వివిధ విభాగాల్లో బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రాండ్ మాస్టర్ బాలరాజ్ అర్హులైన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ బాలరాజ్ మాట్లాడుతూ.. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు. బాధ్యతలను విస్మరించకుండా సమాజం పట్ల చైతన్యంతో వ్యవహరించాలని అన్నారు.

మహిళలు, బాలికల భద్రత నేటి సమాజంలో అత్యంత కీలకమైన అంశమని పేర్కొంటూ, ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కుంగ్ ఫు, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యలను అభ్యసించాలని సూచించారు. మహిళలు రాత్రి మాత్రమే కాకుండా పగటిపూట కూడా ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా సంచరించగలిగినప్పుడే నిజమైన భద్రత సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

కుంగ్ ఫు, కరాటే వంటి విద్యలు ఆత్మరక్షణతో పాటు శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ఇటువంటి మార్షల్ ఆర్ట్స్ శిక్షణకు ప్రోత్సహించాలని కోరారు. క్రమశిక్షణతో శిక్షణ పొందిన యువత దేశాభివృద్ధికి, సమాజ సేవకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



శ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయంలో వైభవంగా దేవీ నవరాత్రి పూజలు

సి కే న్యూస్ షాద్‌నగర్: అక్టోబర్ 16:షాద్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న శివ హనుమాన్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం ఆరో రోజు అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, అభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి, హారతులు ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.దేవీ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు అమ్మవారికి అభిషేకం, గౌరీ పూజ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

కాలనీవాసులు, పుర ప్రముఖులు, అమ్మవారి భక్తులు, భజన మండలి సభ్యులు సకాలంలో ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

# సద్దుల బతుకమ్మ వచ్చింది.. చీరలు పంపిణీ ఎప్పుడో?

ప్రభుత్వ నిర్లక్ష్యమా

అధికారుల నిర్లక్ష్యమా

అక్టోబర్ 16 సీ కే న్యూస్ చేగుంట : సద్దుల బతుకమ్మ పండుగ వచ్చింది,కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ బతకమ్మ సంబరాలకు మహిళలకు ఇచ్చే బతుకమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టడం ఎప్పుడు, నెల కిందటే చేగుంట మండలంలోని ఐకేపీ కేంద్రానికి చీరల మూటలు చేరి సుమారు 20 అయింది, బతుకమ్మ చీరలు ఆయా గ్రామాలకు చేరకుండా చీరల మూటలు ఐకేపీ కార్యాలయంలో మూలన పడ్డాయి. గ్రామాలలో ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయాల్సి ఉన్నా, ఉన్నతాధికారుల నుంచి అదేశాలు రాకపోవడంతో పంపిణీ నిలిచింది. మండలం లోని అన్ని గ్రామాలలో ఆదివారం జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకలున్నప్పటికీ, మహిళలకు ఇప్పటి వరకు చీరలు చేతికి అందకపోవడంతో



మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి, మండలంలోని అని గ్రామాలలో బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని మహిళలు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు పట్టభద్రుల ఓటరుగా నమోద చేసుకోవాలిని పిలుపునిచ్చిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గ నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 16: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదుపై

- పట్టభద్రుల ఓటుతో ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడాలి
- నందిగామ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ స్వామి గౌడ ఆధ్వర్యంలో

యువత, విద్యావంతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు.

2023లోపు డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకుని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో చేగూర్ నందిగామ పీఏసీఎస్ చైర్మన్లు పసుల బుచ్చయ్య, చంద్రపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, జితేందర్ రెడ్డి, నర్సింహులు, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం, బుగ్గోనీగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్, నందిగామ ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఆవుల మంద శివ శంకర్, వెంకమ్మగూడ గ్రామ మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, ఇన్‌చార్జీలు నర్సింహులు, జంగయ్య, కాంగ్రెస్ పార్టీ తాలూకా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండాల అనిల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ విఘ్నేష్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చందాయిపేట లో వైభవంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు,

సీ కే న్యూస్ చేగుంట :చేగుంట మండలం లోని,చందాయిపేట్, కర్ణాల పల్లి, వడియారం, అన్నంత సాగర్ గ్రామాలలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయా మండపాలా వద్ద నిర్వాహకులు, భక్తులు,దుర్గమ్మను చదువుల తల్లి సరస్వతి దేవి రూపంలో తెలుపు రంగు చీర, వీణ, హంసలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.



# ఆఫీసర్స్ కాలనీలో ఘనంగా చండీ యాగం

- దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద వితరణ
- అన్నదాతలుగా కోస్గి విజయ్ కుమార్ దంపతులు



సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 16:షాద్‌నగర్ పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో చండీ యాగాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ జరిగిన యాగంలో భక్తులు పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.చండీ యాగం సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. యాగం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమానికి కోస్గి విజయ్ కుమార్ దంపతులు అన్నదాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, రాజకీయ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన చండీ యాగం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించాయి. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

# చింతకాని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులకు ఘన సన్మానం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన మన న్యూస్ జొన్నలగడ్డ మల్లేశ్వరి, మండల కార్యదర్శి గా ఎన్నికైన సీకే న్యూస్ పిచ్చయ్యలను తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చింతకాని మండల నాయకులు,ఐతం ఆదినారాయణ, దర్శ బాలకృష్ణ, వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ నారుపోగు నాగయ్య, ఐతం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ జర్నలిజం రంగంలో మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు

# రూ.20 వేల అప్పు వివాదం.. సెక్యూరిటీ గార్డు దారుణ హత్య, ఇద్దరు నిందితుల అరెస్ట్

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 16 :**రూ. 20,000 అప్పు తిరిగి చెల్లించే విషయంలో తలెత్తిన వివాదం ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. కొత్తూరు సమీపంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న యువకుడిని దారుణంగా హత్య చేసిన సంఘటనలో ఇద్దరు ఆటో డ్రైవర్లను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల,కథనం,ప్రకారం.బాధితుడు బడికే ప్రేమ్ కుమార్ (18) కొత్తూరు పరిధిలోని తీగాపూర్ గ్రామ శివారులో ఉన్న "డ్రీమ్ మెడో" వెంచర్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 14వ తేదీ సాయంత్రం ప్రేమ్ కుమార్ తీవ్ర గాయాలతో హత్యకు గురైనట్లు కొత్తూరు పోలీసులకు సమాచారం అందింది. మృతుడి తల్లి బడికే లలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



అక్టోబర్ 14 ఉదయం నిందితుడు మహమ్మద్ ఇర్ఫాన్ (ఘా–1) మృతుడికి ఫోన్ చేసి తను ఇచ్చిన రూ. 20,000 అప్పు తిరిగి ఇవ్వాలని కోరాడు. ప్రేమ్ కుమార్ వెంటనే డబ్బులు చెల్లించలేనని చెప్పడంతో, ఇద్దరూ కలిసి మద్యం తాగుదామని,వెంచర్‌కు,ఆహ్వానించాడు. అనంతరం ఘా–1 తన స్నేహితుడైన మహమ్మద్ నవాజుద్దీన్ (ఘా–2) కు ఫోన్ చేసి బీరు సీసాలు తీసుకురావాలని చెప్పాడు. ముగ్గురూ కలిసి వెంచర్‌లో మద్యం తాగుతున్న సమయంలో మళ్లీ అప్పు విషయమై వాగ్వాదం జరిగింది. ఆగ్రహానికి గురైన ఘా–1 తన వద్ద ఉన్న కత్తితో ప్రేమ్ కుమార్ పొత్తికడుపు, ఛాతీ, వీపుపై పలుమార్లు పొడిచాడు. ఈ సమయంలో ఘా–2 మృతుడిని గట్టిగా పట్టుకుని దాడికి సహకరించాడు. తీవ్ర గాయాలైన ప్రేమ్ కుమార్ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు.

మహమ్మద్ ఇర్ఫాన్ (20) వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: బహాదూర్ పురా, హైదరాబాద్.

మహమ్మద్ నవాజుద్దీన్ (23) -- వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: ఉడంచెడ్డ, మైలార్‌దేవ్‌పల్లి, స్వస్థలం: మహబూబ్‌నగర్.

కేసు ఛేదన – స్వాధీనం చేసుకున్న వస్తువులు

క్లూస్ టీమ్, విశ్లేషణల ఆధారంగా అక్టోబర్ 15 మధ్యాహ్నం తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఘా–1, ఘా–2 లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించగా, వారి వద్ద నుంచి:

హత్యకు ఉపయోగించిన మెరూన్ రంగు ప్లాస్టిక్ హ్యాండిల్ కత్తి ,రక్తపు మరకలున్న దుస్తులు

హోండా యాక్టివా స్కూటర్, ఒక ఆటో రెండు మొబైల్ ఫోన్లు (రియల్‌మీ జ21, వివో) స్వాధీనం చేసుకున్నారు. ఘా–1 పై గతంలో బహాదూర్ పురా, షాద్ నగర్ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన కొత్తూరు ఇన్‌స్పెక్టర్ బి.నాగార్జున రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం.గోపాలకృష్ణ మరియు సిబ్బందిని ఫ్యూచర్ సిటీ సీపీ డాక్టర్ తరుణ్ జోషి, డీసీపీ సి.సిరిషా రాఘవేంద్ర, ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ అభినందించారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోలీసు అధికారులు..

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో మర్యాదపూర్వక భేటీ
- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి -- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 16 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కేశంపేట సీఐ శ్రీనివాస్, షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పోలీసు అధికారులు ఎమ్మెల్యేకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా షాద్‌నగర్ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సరితా తిరుపతయ్య



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**గద్వాల పట్టణంలోని రాంనగర్ 25వ వార్డు రామాలయం వద్ద గల ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపురసుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఉ టి జి ఎస్ జి డి సి ఎఫ్ ఎల్ చైర్మన్ సరితా తిరుపతయ్య ని ఘనంగా సన్మానించి ఆహ్వానించారు.

అనంతరం సరితా తిరుపతయ్య అమ్మవారికి కుంకుమార్చన, పవళింపు సేవ, అష్టోత్తరం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా, మండల, టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు హాస్పిటల్ కు వెళ్లి, ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కేంద్రంలోని సురక్షిత,ఓపిక్ హాస్పిటల్లో కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఏసేపు భార్య రుత్తమ్మ మరియు నాగన్న కొడుకు సందీప్ క్షతగాత్రులను బాసు హనుమంతు నాయుడు గారు పరామర్శించి,తన్నీరు హరీష్ రావు సూచన మేరకు బాధితులకు హాస్పిటల్ కు వెళ్లి, ఒక్కొక్కరికి 10,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు..... గాయపడిన క్షతగాత్రులు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు...

ఈ కార్యక్రమంలో నూర్ పాషా,బాసు గోపాల్, రాజు నాయుడు,వెంకటరమణ,జమన్న, నాగరాజు,ఆంజనేయులు,సామెలు, ఇంజన్న,తిమ్మప్ప, రాముడు, నరసింహులు, గోవిందు, వీరేష్, భాస్కర్,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# రైతులకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

- బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా శాఖ డిమాండ్
- కాంగ్రెస్ అంటేనే కరువు.. కరువు అంటేనే కాంగ్రెస్.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 16.**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు రైతులు పాల్గొని.

రైతులకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో భువనగిరి డీఈ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని కిసాన్ మోర్చా నాయకులు విమర్శించారు. విద్యుత్ అంతరాయాలతో పంటలు ఎండిపోతున్నాయని, వోల్టేజీ హెచ్చుతగ్గుల కారణంగా వ్యవసాయ బోరు మోటార్లు, స్టార్టర్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నర్సింహా యాదవ్ మాట్లాడుతూ, రైతులకు పగటిపూట కనీసం 12 గంటల త్రీ–ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు, లోవోల్టేజీ కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంతో పాటు, కాలిపోయిన



ప్రతి వ్యవసాయ మోటారుకు రూ.10 వేల చొప్పున మరమ్మతు ఖర్చులు ప్రభుత్వం భరించాలని కోరారు. తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగానికి సంబంధించిన అప్పులు, ప్రాజెక్టులు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొక్కారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి దశరథ, ఉపాధ్యక్షుడు పాండు రంగారెడ్డి, యాదాద్రి బోనగిరి జిల్లా కార్యదర్శి కందుల తానేష గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్



భక్తిభావంతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసుకోవాలి

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 15**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బాతక లావణ్య దేవేందర్ యాదవ్ అమ్మవారికి,ప్రత్యేక,పూజలు,అర్చనలు,నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలను సజీవంగా ఉంచుతూ,భక్తిభావంతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను,స్థానిక యువతను అభినందిస్తూ నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ కౌన్సిలర్ మాదారం కృష్ణయ్య గౌడ్ మాజీ సర్పంచ్ జనగా జగన్ మాజీ ఎంపిటిసి కృష్ణ గౌడ్ పేపర్ యాదయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్ దుర్గామాత కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# సరస్వతీ దేవి పూజల్లో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్

తాయమ్మ భవానీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు..

మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న న్యాయమూర్తి

**నారాయణపేట జిల్లా అక్టోబర్ 16,(సి కే న్యూస్):**నారాయణపేట పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ తాయమ్మ భవానీ మాత దేవస్థానంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఇన్‌చార్జి కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు మంగళహారతి, సాయంత్రం 7 గంటలకు అభిషేకం, ఇతర ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు మంగళహారతి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.



మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన న్యాయమూర్తి

అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి వేడుకల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టత, మహిళల ఐక్యతకు పండుగ ప్రతీకగా నిలిచే ప్రాధాన్యతను వివరించి, మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జ్యోతి, సంధ్య,భారతి, దత్తు చిల్లాల్, ఎడ్కె నాగేందర్,అశోక్ ఏడకేతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేకగూడ పీఏసీఎస్ వివాదంలో కీలక మలుపు

- మంజుల పిటిషన్‌కు వచ్చిన తీర్పుపై కోర్టుకెక్కిన "అంబటి"..
- సవాల్ చేసిన అంబటి ప్రభాకర్‌కు అనుకూలంగా మరో తీర్పు



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 16 :**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) పాలనకు సంబంధించిన వివాదం తెలంగాణ హైకోర్టులో కీలక మలుపు తిరిగింది. పీఏసీఎస్ మాజీ అధ్యక్షురాలు కె. మంజుల తొలుత కోర్టును ఆశ్రయించగా, ఆమెకు అనుకూలంగా తీర్పు వచ్చిన సంగతి విధితమే. ఈ తీర్పును సవాల్ చేస్తూ ప్రస్తుత పీఏసీఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, అనంతరం ఆయనకు అనుకూలంగా మరో తీర్పు వెలువడిందని చైర్మన్ అంబటి ప్రభాకర్ మీడియాకు వివరించారు. మేకగూడ పీఏసీఎస్ పాలకవర్గం పదవీకాలం, అనంతరం పర్సన్ ఇన్‌ఛార్జ్ కమిటీ నియామకంపై నెలకొన్న వివాదమే ఈ న్యాయపోరాటానికి కారణమైంది. మాజీ అధ్యక్షురాలు కె. మంజులతో పాటు పలువురు పాలకవర్గ సభ్యులు తమ పదవీకాలాన్ని కొనసాగించాలనే అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

ఈ వ్యవహారంలో తొలుత మంజుల పిటిషన్‌పై ఆమెకు అనుకూలంగా తీర్పు రావడంతో, ఆ తర్వాత దానిని అంబటి ప్రభాకర్ సవాల్ చేశారు. ఈ సవాల్‌పై విచారణ జరిపిన అనంతరం హైకోర్టు అంబటి ప్రభాకర్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ఆయన తీర్పు ఉత్తర్వులను మీడియాకు విడుదల చేశారు. దీంతో మేకగూడ పీఏసీఎస్ వ్యవహారంలో న్యాయపరంగా మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇదిలా ఉండగా, పీఏసీఎస్ మాజీ పాలకవర్గం అసలు ఐదేళ్ల పదవీకాలం 14-02-2025తో ముగిసిందని, ఆ తర్వాత వారు తాత్కాలికంగా కొనసాగిన నామినేటెడ్ వ్యక్తులేనని ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించినట్లు ఉత్తర్వులలో పేర్కొనబడింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్‌లో సొసైటీ ఆర్థిక వ్యవహారాలపై పలు అభ్యంతరాలు నమోదైనట్లు ప్రభుత్వం తన కౌంటర్‌లో ప్రస్తావించింది. సన్‌డ్రీ క్రెడిటర్స్, డెబిటర్స్ ఖాతాలు, రుణాలు--వడ్డీ వసూళ్లు, పెరిగిన బకాయిలు, గోదాముల నిర్మాణం, కాంట్రాక్టుల నిర్వహణ తదితర అంశాల్లో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం తరఫున కూడా ఆరోపణలు చేసినట్లు వారు పేర్కొన్నారు. అయితే ఈ అంశాలు న్యాయస్థానం ముందు వినిపించిన వాదనల్లో భాగమేనని, ఆరోపణలపై తుది న్యాయపరమైన నిర్ణయాన్ని సంబంధిత ఉత్తర్వుల ప్రకారం చూడాల్సి ఉంటుంది. పీఏసీఎస్ ఆర్థిక, పరిపాలనా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సహకార చట్టంలోని సెక్షన్ 32(7)(ఖ) కింద ప్రభుత్వం జీ.ఓ.ఆర్టీ నెం.607, తేదీ 24-09-2026 ద్వారా పర్సన్ ఇన్‌ఛార్జ్ కమిటీని నియమించినట్లు ప్రభుత్వం తరఫున వాదించారు. మంజుల కోర్టును ఆశ్రయించడం, ఆమెకు అనుకూలంగా తొలి తీర్పు రావడం, ఆ తీర్పును అంబటి ప్రభాకర్ సవాల్ చేయడం, అనంతరం ఆయనకు అనుకూలంగా మరో తీర్పు వెలువడటంతో మేకగూడ పీఏసీఎస్ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## కాసం ఫ్యాషన్ ఎదురుగా ఉన్న రోడ్డుపై నిలిపి ఉన్న బార్కెట్లను తొలగించాలి అని ప్రయాణికుల విజ్ఞప్తి..




**మధిర అక్టోబర్ 16(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర మున్సిపాలిటీ పరిధిలోని కాసం ఫ్యాషన్ షో రూమ్ కు సంబంధించిన బార్కెట్లను రోడ్డుపై నిలిపి ఉంచడంతో రోడ్డు ఇరుకుగా ఉండడం వలన అటుగా ప్రయాణించి వారు ప్రమాదాల బారిన అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై నిలిపించిన బార్కెట్లను తొలగించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు..

## కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లనే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం లింగాల




**మధిర అక్టోబర్ 16(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర వబి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ,కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన వల్లనే రాష్ట్రం లో కరెంటు కష్టాలు మొదలయ్యాయి అని జడ్పీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ లింగాల.కమల్ రాజు గారు అన్నారు.స్థానిక నాయకులు తో కలిసిమధిరపార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీకటి రాష్ట్రం నుండి 24గంటలు విరామం లేకుండా కరెంటు ఇచ్చే విధంగా రాష్ట్రాన్ని కెసిఆర్ తయారు చేశారని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 3సంవత్సరాలకే అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.అధికారులు మీద చర్యలు తీసుకుంటే పరిష్కారం కాదని సంబంధిత మంత్రి పై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకుని పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు .సమావేశంలో మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు.నాగేశ్వరరావు పట్టణ మాజీ కార్యదర్శి అరిగె.శ్రీనివాస రావు కౌన్సిలర్ వైవి.అప్పారావు శివాలయం కమిటీ మాజీ చైర్మన్ వంకాయలపాటి.నాగేశ్వరరావు నాయకులు పల్లపాటి.కోటేశ్వర్ రావు నాగులంచ.రామారావు చీదిరాల.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా మొదటి ప్రాధాన్యత

- **మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత**
- **మధిర 17వ వార్డులో చైర్పర్సన్ పర్యటన..సమస్యల తక్షణ పరిష్కారానికి ఆదేశాలు**
- **మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదు**



**మధిర అక్టోబర్ 16(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర ప్రజా సమస్యల పరిష్కారమే తమ మొదటి ప్రాధాన్యత అని,ప్రజలకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతోనే నేరుగా వార్డుల్లోకి వచ్చి సమస్యలను పరిశీలిస్తున్నామని మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు శుక్రవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఆమె విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో ఆమె వెంట వైస్ చైర్మన్ కోన ధని కుమార్ ఆ వార్డు కౌన్సిలర్ ములకలపల్లి వినయ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పాల్,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.వార్డులో కాలినడకన తిరిగి ప్రతి వీధిని పరిశీలించిన చైర్పర్సన్ సుజాత,ఆ వార్డు కౌన్సిలర్ మరియు స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,వార్డులో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించాము అని అన్నారు.ఎక్కడైతే డ్రైనేజీలు పూడిపోయి మురుగునీరు నిలుస్తోందో,ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించాను తెలిపారు.ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి అని అధికారులకు సూచించారు.మౌలిక వసతుల కల్పనలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా సహించేది లేదు అని అధికారులను ఆమె హెచ్చరించారు.ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ పర్యాటంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొల్లంపల్లి దర్గాలో యశోద కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం

**అక్టోబర్ 17, 18 తేదీల్లో వైద్య సేవలు.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి – డాక్టర్ రవీందర్ లకావత్**

**నారాయణపేట జిల్లా అక్టోబర్ 16,(సి కే న్యూస్):** కొల్లం పల్లి లో సర్వమత సమ్మేళనం సందర్భంగా నారాయణపేట పట్టణంలోని ఓల్డ్ గంజ్లో ఉన్న యశోద కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కొల్లంపల్లి దర్గా వద్ద అక్టోబర్ 17, 18 తేదీల్లో రెండు రోజుల పాటు మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, వివిధ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.

ఈ శిబిరానికి సంబంధించిన ప్రచార పోస్టర్ను శుక్రవారం యశోద కేర్ హాస్పిటల్స్లో విడుదల చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు నిపుణులైన వైద్యుల సలహాలు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందించనున్నారు.

వివిధ విభాగాల్లో నిపుణులైన వైద్యులతో సేవలు

యశోద కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరంలో ఆర్థోపెడిక్స్, రేడియాలజీ, జనరల్ సర్జరీ, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఫిజియోథెరపీ, యునాని వైద్య విభాగాలకు సంబంధించిన నిపుణులు సేవలందించనున్నారు. ఎముకలు, కీళ్లు, నడుము నొప్పులు, గాయాలు, మహిళల ఆరోగ్య సమస్యలు, సాధారణ అనారోగ్య సమస్యలపై వైద్యుల సంప్రదింపులు అందుబాటులో ఉంటాయి. అవసరాన్ని బట్టి తదుపరి పరీక్షలు, చికిత్సకు సంబంధించిన మార్గదర్శకత్వం కూడా అందించనున్నారు. అందుబాటును బట్టి మందుల పంపిణీ చేపట్టనున్నారు.



శిబిరంలో పాల్గొనే వైద్య నిపుణుల్లో డా. జె. నవీన్ కుమార్ రెడ్డి (ఆర్థోపెడిక్స్, కాంప్లెక్స్ ట్రామా, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్), డా. రవీందర్ లకావత్ (రేడియాలజిస్ట్), డా. రాజ్ కుమార్ మంచాల (జనరల్, లాపరోస్కోపిక్ సర్జన్), డా. అమిత (గైనకాలజిస్ట్, ప్రసూతి వైద్య నిపుణురాలు, ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్), డా. ప్రశాంత్ రెడ్డి (జనరల్ ఫిజీషియన్), డా. మహేష్ (ఫిజియోథెరపిస్ట్), డా. రుహి రిజ్వానా (యునాని వైద్య నిపుణురాలు) ఉన్నారు.శిబిరానికి డా. ప్రశాంత్ రెడ్డి వైద్య సేవలందించనుండగా,వెంకటేష్ క్యాంప్ ఇన్చార్జ్గా వ్యవహరించనున్నారు.ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలు పొందాలని, కొల్లంపల్లి దర్గా వద్ద నిర్వహించే ఈ రెండు రోజుల మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యశోద కేర్ హాస్పిటల్స్ యాజమాన్యం కోరింది.

## మధిర ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికులకు ఇబ్బందులు -- విజయవాడ వెళ్లాల్సిన బస్సు అకస్మాత్తుగా హైదరాబాద్కు మళ్లింపు!

**మధిర అక్టోబర్ 16(సికె న్యూస్)ప్రతినిధి.**

మధిర ఆర్టీసీ బస్టాండ్లో అధికారుల సమన్వయ లోపం, సిబ్బంది నిర్లక్ష్యం ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను, గందరగోళాన్ని సృష్టించాయి.

పల్లె వెలుగు బస్సు కు ఎక్స్ప్రెస్ బోర్డు

ఆర్టీసీ బస్టాండ్లో పల్లె వెలుగు బస్సుకు ముందుభాగంలో ఎక్స్ప్రెస్' అని, బోర్డు పెట్టి అదిగా డబ్బులు వసూలు చేస్తున్న వైనం.ఆర్టీసీ బస్టాండ్లో విజయవాడ వెళ్లేందుకు ప్రయాణికులంతా ఆ బస్సు ఎక్కి తమ సీట్లలో ప్రశాంతంగా కూర్చున్నారు. సమయం కాగానే డ్రైవర్, కండక్టర్ ఆ బస్సును బస్టాండ్ నుండి బయలుదేరదీశారు.

బస్సు స్థానిక వైయస్సార్ సర్కిల్ వద్దకు చేరుకునేసరికి డిపో నుండి డ్రైవర్, కండక్టర్లకు అత్యవసర ఫోన్ కాల్ వచ్చింది.




"ఈ బస్సు విజయవాడ వెళ్లడం లేదు.. హైదరాబాద్కు వెళుతుంది, వెంటనే ప్రయాణికులను దింపేయండి" అని ఆదేశాలు అందడంతో సిబ్బంది అవాక్కయ్యారు.

దీంతో హుటాహుటిన బస్సును వైయస్సార్ సర్కిల్ వద్దే వెనక్కి తిప్పిన (రివర్స్) డ్రైవర్, కండక్టర్.. బస్సును నేరుగా మధిర ఆర్టీసీ డిపో వద్దకు తీసుకెళ్లి హైదరాబాద్ సర్వీస్ పాయింట్ వద్ద నిలిపారు.

తమను గమ్యస్థానానికి చేర్చాల్సిన బస్సును సగం దారిలో తిప్పి, మళ్లీ డిపోకు తీసుకురావడంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మేము ఎక్కింది విజయవాడ బస్సు అని బోర్డు చూసే కదా! ఇప్పుడు మధ్యలో వచ్చి హైదరాబాద్ అంటారేంటి? మేము బస్సు దిగేది లేదు" అంటూ డ్రైవర్, కండక్టర్లతో ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు.

ఎక్కడికి వెళ్లాలో ముందే స్పష్టత ఇవ్వకుండా, ప్రయాణికులను చేయటం ఏమిటని సిబ్బందిని నిలదీశారు. ఆర్టీసీ అధికారుల అజాగ్రత్త వల్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, దీనిపై బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి: బీజేపీ డిమాండ్



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.

భారతీయ జనతా పార్టీ మండల శాఖ, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ నేతృత్వంలో విద్యుత్ అధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పంటలు పొట్ట దశలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, దీంతో వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ కోతలను తక్షణమే నివారించాలని సంబంధిత అధికారులను కోరారు. అనంతరం నిరంతర విద్యుత్ సరఫరా చేపట్టాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహ ముదిరాజ్, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల పెద్ద మచ్చగిరి, ఆనందు, పద్మారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పదాధికారులు, యువ మోర్చా మండల అధ్యక్షుడు మైసొల్ల చిన్న మచ్చగిరి, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశా

## అమీన్పూర్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కాటా సునీత రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు**

**జబర్దస్త్ కమెడియన్ రచ్చ రవి, వినోదిని బృందం ప్రత్యేక ఆకర్షణ**

**అమీన్పూర్, అక్టోబర్ 16 (సీ కే న్యూస్ ):**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు అమీన్పూర్ డివిజన్లో శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాటా సునీత రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు మహిళల కోలాహలం,ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా సాగాయి. ఈ వేడుకల్లో మహిళలు, చిన్నారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, లయబద్ధంగా అడుగులు వేస్తూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు.

మహిళల ఆటపాటలతో అమీన్ పూర్ గ్రామం పండుగ శోభను సంతరించుకుంది.

ఈ వేడుకల్లో జబర్దస్త్ కమెడియన్ రచ్చ రవి, సినీ కళాకారిణి వినోదిని, సింగర్ ఉషా రాణి బృందం తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. హాస్య కార్యక్రమాలు, వినోదభరిత ప్రదర్శనలు, ప్రత్యేక కళాకారుల ఆటపాటలు కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.ఈ కారక్రమంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ, మాజీ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి పాల్గొని బతుకమ్మ సంబరాలు విజయవంతం చేశారు.



కళాకారుల ప్రదర్శనలను తిలకించిన ప్రజలు కేరింతలు, చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకల ప్రాంగణమంతా సందడిగా మారింది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటా సునీత రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబరాలు మహిళల్లో ఐక్యతను, సాంస్కృతిక చైతన్యాన్ని చాటిచెప్పాయి.

సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ, ఆధునిక వినోద కార్యక్రమాలను జోడించి నిర్వహించిన ఈ వేడుకలు అమీన్పూర్ డివిజన్లో పండుగ వాతావరణాన్ని నింపాయి.